క్లుప్తంగా

జాతీయ స్థాయి క్రీడాపోటీల్లో విద్యార్థి ప్రతిభ



కాంస్య పతకం సాధించిన విద్యార్థితో హెచ్‌ఎం

ఐరాల: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి వంశీకృష్ణ బిహార్ రాష్ట్రంలో జరిగిన జాతీయ స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో ప్రతిభ కనబరిచి కాంస్య పతకం సాధించినట్లు హెచ్‌ఎం కోమల తెలిపారు. గత నెల 20 నుంచి 25వ తేదీ వరకు ఈ పోటీలు పాట్నాలో నిర్వహించారని ఆమె చెప్పారు. వంశీకృష్ణ, పీడీ దేవాను జిల్లా సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు జనార్ధన్‌యాదవ్, కార్యదర్శి రమేష్, ఉపాధ్యాయులు అభినందించారు.

వన్ స్టాప్..వన్ ప్రోడక్ట్ దుకాణం ప్రారంభం



రైల్వేస్టేషన్‌లోని వన్‌స్టాప్ వన్ ప్రోడక్ట్ దుకాణం

చిత్తూరు కార్పొరేషన్: చిత్తూరు రైల్వేస్టేషన్‌లో వన్ స్టాప్–వన్ ప్రోడక్ట్ దుకాణాన్ని ప్రధాని మంత్రి నరేంద్రమోదీ మంగళవారం వర్చువల్ విధానంలో ప్రారంభించారు. గత ఏడాది పలమనేరు టెర్రకోట బొమ్మల విక్రయాల నిమిత్తం ఇక్కడ రైల్వేస్టేషన్‌లో దుకాణం ఏర్పాటు చేశారు. ఎన్నికల సమయంలో ప్రచారం కోసం వీటిని తిరిగి ప్రారంభించారని ప్రయాణికులు పేర్కొన్నారు. చేతివృత్తులను ప్రోత్సహించడానికి దీనిని ప్రారంభించినట్లు రైల్వే అధికారులు తెలిపారు. కార్యక్రమంలో గుంతకల్లు ఎస్‌డీఈఎస్‌హెచ్‌ఎం సీతల్ బన్సాల్, తిరుపతి ఏడీఈఎన్ శేషు, కమర్షియల్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశు, స్టేషన్ మాస్టర్ ముత్తుస్వామి, ఆర్‌పీఎఫ్ సీఐ కోటేశ్వరరావు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు జగదీశ్వరనాయుడు, మాజీ ఎంపీ దుర్గ, మాజీ ఎమ్మెల్యే వెంకటేశ్వర చౌదరి, నాయకులు చిట్టిబాబు, శ్రీనివాసులు, బ్రహ్మానందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయినులకు సన్మానం


యాదమరి : స్థానిక ఉన్నత పాఠశాలలో మంగళవారం మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయినులను ఎస్టీయూ నేతలు సన్మానించారు. ఎంఈవోలు రుక్మిణీ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మరథంపై విహారం



బంగారుపాళెం : మొగిలీశ్వరస్వామి ఆలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం సాయంత్రం మొగిలీశ్వరస్వామి, కామాక్షమ్మ బ్రహ్మరథంపై ఊరేగుతూ భక్తులను అనుగ్రహించారు. ఉదయం స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక అభిషేకాలు, పూజలు చేశారు. భక్తులు రథంపై బొరుగులు, మిరియాలు చల్లి మొక్కులు చెల్లించారు. బెంగళూరు ఆక్స్‌ఫర్డ్ డెంటల్ కళాశాల యజమాని నరసరాజు కుటుంబ సభ్యులు ఉభయదారులుగా వ్యవహరించారు. పలమనేరు డీఎస్పీ పరమేశ్వర్‌రెడ్డి బందోబస్తు ఏర్పాటుచేశారు. బంగారుపాళెం సీఐ లక్ష్మయ్య, ఎస్‌ఐ మల్లికార్జున్, ఈఓ మునిరాజు, ఆలయ సిబ్బంది, అర్చకులు పాల్గొన్నారు.

యాదమరిలో..



యాదమరి: పట్టణంలోని ఏకాంబరేశ్వర స్వామి ఆలయంలో జరుగుతున్న శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామి వారు మంగళవారం రాత్రి రావణబ్రహ్మ వాహనంపై విహరించారు. ఉదయం స్వామికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. వన్నెకుల క్షత్రియులు ఉభయదారులుగా వ్యవహరించారు.

తవణంపల్లెలో..

తవణంపల్లె: కాళభైరవేశ్వర స్వామి ఆలయంలో జరుగుతున్న మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం స్వామి వారికి పుష్ప పల్లకి సేవను ఉభయదారులు వైభవంగా నిర్వహించారు. ఉదయం అభిషేకం, ప్రత్యేక అలంకరణ చేశారు. రాత్రి పుష్ప పల్లకి సేవను ఉభయదారులు భైరేశ్వర కాలనీవాసులు చేపట్టారు. ఈవో వెంకటసుబ్బారెడ్డి పర్యవేక్షించారు.

వ్యక్తి ఆత్మహత్య

ఐరాల: స్థానిక వీఎస్ అగ్రహారంలో మంగళవారం కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్‌ఐ రమేష్ కథనం వీఎస్ అగ్రహారానికి చెందిన వినాయక(48) కూలి పనులు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఇంట్లోని వారు తన మాట వినడం లేదని మనస్తాపం చెంది ఈ నెల 10న ఇంటి నుంచి వెళ్లిపోయాడు. పలుచోట్ల వెతికినా ఆచూకీ లేదు. ఈ క్రమంలో అతని కుమారుడు గుణశేఖర్ మంగళవారం మేకలు మేపడానికి నాగంవాండ్లపల్లె సమీపంలోని అటవీ ప్రాంతమైన గాలిగుండు వద్దకు వెళ్లాడు. అక్కడ వినాయక చెట్టుకు ఉరివేసుకుని మృతిచెందినట్టు గుర్తించాడు. మృతుడి భార్య బుజ్జి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ చెప్పారు.

ప్రజల ఆశీస్సులతో మహావృక్షంగా వైఎస్సార్ సీపీ

- పార్టీ ఆవిర్భావ వేడుకల్లో విజయానందరెడ్డి



చిత్తూరు కార్పొరేషన్: కేక్ కట్ చేస్తున్న విజయానందరెడ్డి, అముద తదితరులు



యాదమరి: కేక్ కట్ చేస్తున్న నియోజకవర్గ సమన్వయకర్త, నాయకులు

చిత్తూరు కార్పొరేషన్: వైఎస్సార్ సీపీ 14వ ఆవిర్భావ వేడుకలను మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. తొలుత పార్టీ జెండాను నియోజకవర్గ వైఎస్సార్ సీపీ సమన్వయకర్త విజయానందరెడ్డి ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు. కేక్ కట్ చేసి మాట్లాడారు. మాజీ సీఎం వైఎస్సార్ దుర్మరణం అనంతరం రాష్ట్రంలో జరిగిన సంఘటనలు అందరికీ తెలుసన్నారు. రాజకీయంగా ఎన్ని ఇబ్బందులు పెట్టినా, ఆటుపోట్లకు గురైనా అన్నింటినీ ఓర్చుకుంటూ జగన్‌మోహన్‌రెడ్డి వైఎస్సార సీపీని స్థాపించి, ప్రజల్లోకి బలంగా వెళ్లగలిగారన్నారు. ప్రజా సంకల్ప పాదయాత్రలో ఇచ్చినవి, ఇవ్వని హామీలను అధికారంలోకి వచ్చాక నెరవేర్చి, అన్ని వర్గాల జీవితాల్లో వెలుగులు నింపారన్నారు. కులమతాలు, పార్టీలకు అతీతంగా లబ్ధిదారులకు మేలు చేశారు కాబట్టే వారందరి ఆశీస్సులతో పార్టీ మహా వృక్షంగా ఎదిగిందని చెప్పారు. కార్యక్రమంలో మేయర్ అముద, డిప్యూటీ మేయర్లు చంద్రశేఖర్, రాజేష్‌కుమార్‌రెడ్డి, నగర పార్టీ అధ్యక్షులు జ్ఞానజగదీష్, టిమ్ము, , గుడిపాల మండల పార్టీ అధ్యక్షుడు జనార్ధన్, చిత్తూరు మండల అధ్యక్షుడు త్యాగ, జెడ్పీటీసీ బాబునాయుడు, గుడిపాల ఎంపీపీ ప్రసాద్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, టౌన్ బ్యాంకు చైర్మన్ రాంగణేష్, కార్పొరేటర్లు, ఎంపీటీసీ, సర్పంచులు, నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

బంగారుపాళెంలో..

బంగారుపాళెం బంగారుపాళెంలో వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాలఏకరి కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ కుమార్‌రాజా, పార్టీ మండల కన్వీనర్ రామచంద్రారెడ్డి మాట్లాడారు. కరిడివారిపల్లెలో దివంగత వైఎస్‌ఆర్ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. పార్టీ జెండాను ఆవిష్కరించారు. కేట్ కట్ చేసి పంచిపెట్టారు. ఎంపీపీ అమరావతి, వైస్ ఎంపీపీ శిరీష్ రెడ్డి, జెడ్పీటీసీ సోమశేఖర్, స్థానిక సర్పంచ్ ఆశా, ఉప సర్పంచ్ హరిప్రసాద్‌రెడ్డి, వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ మొగిలీశ్వర్, రాష్ట్ర రైతు విభాంగం కార్యదర్శి ప్రవీణ్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ దత్తాత్రేయ రెడ్డి, పార్టీ జిల్లా కార్యదర్శి ప్రకాష్‌రెడ్డి, జిల్లా సేవాదల్ అధ్యక్షుడు కిషోర్‌రెడ్డి, పార్టీ ఎగ్జిక్యూటివ్ సభ్యుడు రఘుపతిరాజు, బీసీ నాయకుడు దొరస్వామి, జిల్లా యూత్ ఉపాధ్యక్షుడు మహేంద్ర, ఎన్‌ఆర్‌ఐ భరత్‌రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు నాగరాజ, ఏఎంసీ మాజీ డైరెక్టర్ పాలాక్షిరెడ్డి, మాజీ రైతు సంఘం అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, షాకీర్, ఖాదర్, ముభారక్ పాల్గొన్నారు.

పూతలపట్టులో..

పూతలపట్టు: పూతలపట్టులో నిర్వహించిన పార్టీ ఆవిర్భావ దినోత్సవంలో నాయకులు జగదీశ్వర్ రెడ్డి, పార్టీ కన్వీనర్ శ్రీకాంత్‌రెడ్డి, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు జయచంద్రారెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్ సుధాకర్‌రెడ్డి, రాజారత్నంరెడ్డి, జెడ్పీటీసీ దేవిక, వైస్ ఎంపీపీ ద్వారకనాథరెడ్డి, సర్పంచ్ మాసిలామణి, పద్మజారాణి, మణి, వైస్ సర్పంచ్ బాబురెడ్డి, కో–ఆప్షన్ మెంబర్ ఖాదర్‌వలి, షణ్ముగం, నిరంజన్‌రెడ్డి, కోదండరెడ్డి, జీవరత్నం తదితరులు పాల్గొన్నారు.

యాదమరిలో..

యాదమరి : యాదమరిలో పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ సునీల్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరై భారీ కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగనన్న పేదల సంక్షేమమే ధ్యేయంగా పరిపాలన చేస్తున్నారన్నారు. జెడ్పీ వైస్ చైర్మన్ ధనుంజయ రెడ్డి, ఎంపీపీ సురేష్‌బాబు, జిల్లా వైఎస్సార్ సీపీ ప్రధాన కార్యదర్శి మనోహర్ రెడ్డి, ముస్లిం మైనారిటీ కార్పొరేషన్ డైరెక్టర్ కబీర్‌బాష, మాజీ జెడ్పీటీసీ మనోహర్, వైస్ ఎంపీపీ హరనారాయణ రెడ్డి, రవీంద్రబాబు పాల్గొన్నారు.

ఐరాలలో..

ఐరాల: వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు పార్టీ జెండాను ఎగురవేసి, కేక్ కట్ చేసి పంచిపెట్టారు. కన్వీనర్ మాట్లాడారు.

తవణంపల్లెలో..

తవణంపల్లె : మండలంలోని గురుకువారిపల్లెలో మూడు రోడ్ల కూడలిలో వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. చిత్తూరు ఎంపీ రెడ్డెప్ప, జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, పూతలపట్టు నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ సునీల్‌కుమార్, పారిశ్రామిక వేత్త జి.ప్రకాష్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు హరిరెడ్డి ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. వచ్చే ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు కలసికట్టుగా పని చేయాలని దిశానిర్దేశం చేశారు. వైస్ ఎంపీపీ పట్నం ప్రతాప్‌రెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ శరత్‌రెడ్డి, సర్పంచ్ భాను, గాంధీబాబు, హరికృష్ణారెడ్డి, రమణారెడ్డి, ఈశ్వర్ రెడ్డి, గురునాథరెడ్డి, నరోత్తమరెడ్డి, పరమేశ్వరరెడ్డి, ప్రకాష్‌బాబురెడ్డి, మధుకుమార్, చంద్రారెడ్డి, వెంకటరమణ, దూర్వాసులు రెడ్డి, బాలప్రసాద్, ఆనంద్, రఘుపతి తదితరులు పాల్గొన్నారు.



బంగారుపాళెం : కరిడివారిపల్లెలో...



ఐరాలలో..



పూతలపట్టులో..

మహిళా పక్షపాతి సీఎం జగనన్న

- వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త సునీల్‌కుమార్
- మహిళలకు వైఎస్సార్ చేయూత చెక్ పంపిణీ



సీఎం జగన్‌మోహన్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న సునీల్‌కుమార్, నాయకులు

యాదమరి/బంగారుపాళెం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మహిళా పక్షపాతి అని వైఎస్సార్ సీపీ పూతలపట్టు నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ సునీల్‌కుమార్ అన్నారు. యాదమరిలోని ఒక కల్యాణ మండపంలో మంగళవారం 2,849 మంది మహిళలకు నాలుగో విడత వైఎస్సార్ చేయూత కింద రూ.5.34 కోట్లు చెక్కును, బంగారుపాళెంలో 4,377 మంది మహిళలకు నాలుగో విడతలో రూ.8.21 కోట్ల చెక్కును ఆయన అందజేసి మాట్లాడారు.మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలనే ఉద్దేశంతో వైఎస్సార్ చేయూత, వైఎస్సార్ ఆసరా తదితర పథకాలు అమలుచేసి నేరుగా వారి బ్యాంకు ఖాతాలకు నగదు జమ చేస్తున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీని ఆదరించి జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుందామని పిలుపునిచ్చారు. అనంతరం మహిళలతో కలిసి ముఖ్యమంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. , జెడ్పీ వైస్ చైర్మన్ ధనుంజయ రెడ్డి, ఎంపీపీ సురేష్‌బాబు, ఎంపీడీవో సింగయ్య, వెలుగు ఏపీవో కల్పలతా రెడ్డి, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్ రెడ్డి, నాయకులు కబీర్‌బాషా, రవీంద్రబాబు, మనోహర్, హరనారాయణ రెడ్డి, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ రామచంద్రారెడ్డి, ఎంపీపీ అమరావతి, వైస్ ఎంపీపీ శిరీష్‌రెడ్డి, జెడ్పీటీసీ సోమశేఖర్, కురబ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ అమరనాథ్, ఎంపీడీవో శివశంకర్, ఏపీఎం మీరాబాయి పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీని ఆదరించండి



పత్రపల్లె సభలో మాట్లాడుతున్న చిత్తూరు ఎంపీ

తవణంపల్లె: రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి చేసిన అభివృద్ధిని చూపి వైఎస్సార్ సీపీని మరోసారి ఆదరించాలని చిత్తూరు ఎంపీ రెడ్డెప్ప కోరారు. ఆయన మంగళవారం జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, వైఎస్సార్ సీపీ పూతలపట్టు నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ సునీల్‌కుమార్‌తో కలిసి గురుకువారిపల్లె పంచాయతీలో రూ.3 కోట్లతో చేపట్టిన పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. జి.గొల్లపల్లెలో వాటర్ ట్యాంకు, గురుకువారిపల్లెలో ఆరోగ్య ఉప కేంద్రం, బస్సు షెల్టర్ తదితరాలను ప్రారంభించారు. అనంతరం పత్రపల్లెలో ఏర్పాటు చేసిన సభలో మాట్లాడారు. జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు మాట్లాడుతూ ఎన్నికల హామీలను అమలు చేయలేని చంద్రబాబు ఏ ముఖం పెట్టుకుని ఓట్లు అడుగుతారని ప్రశ్నించారు. టీడీపీ, జనసేన ఎన్ని కుట్రలు పన్నినా రానున్న ఎన్నికల్లో గెలిచేది వైఎస్సార్‌సీపీనే అని స్పష్టం చేశారు. పార్టీ నాయకులు, పారిశ్రామికవేత్త ప్రకాష్‌రెడ్డి, నరోత్తమరెడ్డి, వైస్ ఎంపీపీ పట్నం ప్రతాప్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు హరిరెడ్డి, సర్పంచ్ భాను, నాయకులు గురునాథరెడ్డి, శ్రీరాములు రెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, హరికృష్ణారెడ్డి, వివేకానందరెడ్డి, ప్రకాష్‌బాబురెడ్డి, పరమేశ్వరరెడ్డి, రమణారెడ్డి, రవిరెడ్డి,శరత్‌రెడ్డి ఆనంద్, చంద్రారెడ్డి, జగన్నాథరెడ్డి, శివాజీరెడ్డి, వెంకట్రమణ పాల్గొన్నారు.

వైఎస్సార్ ట్రేడ్ యూనియన్‌ను బలోపేతం చేస్తాం

- నేడు చిత్తూరులో బహిరంగ సభ



మాట్లాడుతున్న వైఎస్సార్‌టీయూసీ జోనల్ అధ్యక్షుడు వెంకటప్ప రెడ్డి

చిత్తూరు రూరల్: రాష్ట్రంలో వైఎస్సార్ ట్రేడ్ యూనియన్‌ను బలోపేతం చేసి.. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని విజయపథంలో నడిపించేందుకు కృషి చేస్తామని వైఎస్సార్‌టీయూసీ జోనల్ అధ్యక్షులు వై.వెంకటప్ప రెడ్డి తెలిపారు. మంగళవారం చిత్తూరు ప్రెస్ క్లబ్‌లో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న ఏకైక యూనియన్ వైఎస్సార్‌టీయూసీనే అన్నారు. మూడు జిల్లాల్లో పర్యటించి అన్ని జిల్లాల ట్రేడ్ యూనియన్ నాయకులతో చర్చిస్తున్నట్లు చెప్పారు. చిత్తూరులో బుధవారం నిర్వహించనున్న యూనియన్ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. ఉదయం 9 గంటలకు రైతు బజార్‌వద్ద పతావిష్కరణ అనంతరం రెవెన్యూ భవన్‌లో బహిరంగ సభ నిర్వహించనున్నట్లు చెప్పారు. సమావేశంలో నాయకులు షేక్ మహమ్మద్ రఫీ, మునెప్ప, పలువురు ట్రేడ్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు స్టాండింగ్ కమిటీ ఆమోదం

చిత్తూరు అర్బన్: చిత్తూరులో పలు అభివృద్ధి పనులు, టెండర్ల నిర్వహణకు మునిసిపల్ కార్పొరేషన్ పాలకవర్గం ఆమోదించింది. కార్పొరేషన్ స్టాండింగ్ కమిటీ సమావేశం మంగళవారం సాయంత్రం మునిసిపల్ కార్యాలయంలో మేయర్ అముద అధ్యక్షతన నిర్వహించారు. పలు అంశాలపై చర్చించి ఆమోదించారు. అజెండా అంశాల్లో భాగంగా జాతీయ కాలుష్య నియంత్రణ మండలి వారి జాతీయ స్వచ్ఛమైన గాలి కార్యక్రమం కింద 2023–24 రెండవ దశలో భాగంగా జిల్లా ఇంప్లిమెంటేషన్ కమిటీ ఆమోదించిన పనులను చేయడానికి తీర్మానించారు. కార్పొరేషన్ పరిధిలోని ప్రధాన కూరగాయల మార్కెట్, జంతువధశాల, ఎన్టీఆర్ బస్టాండ్ కాసు బ్రహ్మానంద రెడ్డి బస్టాండ్లలో గేటు వసూళ్ల కోసం నిర్వహించిన వేలం పాటల్లో హెచ్చు పాటదారుడికి గుత్త వసూలు నిమిత్తం దాదాపు రూ.78లక్షలు చెల్లించడానికి ముందుకు వచ్చిన ఎంసీ.విజయానందరెడ్డి కంపెనీకు చెందిన మహేష్ చౌదరికి టెండరు ఇవ్వడానికి ఆమోదించారు. పారిశుధ్య సిబ్బందికి పెంచిన వేతనాల చెల్లింపు, ఇతర అజెండా అంశాలు, టేబుల్ అంశాలను కమిటీ ఆమోదించింది. ఈ సమావేశంలో కమిషనర్ అరుణ, స్టాండింగ్ కమిటీ సభ్యులు, డిప్యూటీ మేయర్ చంద్రశేఖర్, శోభ, సహదేవన్, మునిసిపల్ ఇంజనీర్ గోమతి, ఏసీపీ రామకృష్ణుడు, మేనేజర్ ఉమామహేశ్వర్ రెడ్డి, మెప్మా సీఎంఎం గోపి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

విద్యాశాఖ మంత్రి దృష్టికి టీచర్ల సమస్యలు

చిత్తూరు కలెక్టరేట్ : టీచర్ల సమస్యలను విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ దృష్టికి తీసుకెళ్లినట్లు ఆపస్ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాలాజి తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వ మెమో 57 ప్రకారం సీపీఎస్ అమలు తేదీకి ముందే నోటిఫికేషన్లలో ఉద్యోగాలు (2003) ఉద్యోగ, ఉపాధ్యాయులు దాదాపు 10,500 మందికి పాత పెన్షన్ అమలు చేయాలని కోరామని, సీఎంతో సంప్రదించి నిర్ణయం తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారని తెలిపారు. పలు సమస్యలపై ఆయన సానుకూలంగా స్పందించారని పేర్కొన్నారు.

యువతకు అవగాహన కల్పించండి
– కలెక్టర్ షణ్మోహన్



బోర్డులో సంతకం చేస్తున్న కలెక్టర్ షణ్మోహన్

చిత్తూరు కలెక్టరేట్ : 18 ఏళ్లు నిండిన యువతకు ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించాలని కలెక్టర్ షణ్మోహన్ అన్నారు. మంగళవారం డీఆర్‌డీఏ సమావేశ మందిరం వద్ద ఏర్పాటు చేసిన స్వీప్ యాక్టివిటీ కార్యక్రమాలను కలెక్టర్ పరిశీలించి మాట్లాడారు. మహిళా సంఘాల సభ్యులు క్షేత్రస్థాయిలో ఓటు హక్కు వినియోగంపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అనంతరం సమావేశ మందిరం వద్ద ఏర్పాటు చేసిన 'మేము అందరం ఓటు హక్కును వినియోగించుకుంటాం' అనే బోర్డులో కలెక్టర్ సంతకం చేశారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ తులసి తదితరులు పాల్గొన్నారు.

సబ్‌స్టేషన్ల పరిశీలన

చిత్తూరు కార్పొరేషన్: చిత్తూరులోని గాంధీరోడ్డు, వేపంజేరి సబ్‌స్టేషన్లను ఓఎస్ఎం ట్రాన్స్‌కో సీజీఎం గురవయ్య మంగళవారం పరిశీలించారు. సబ్‌స్టేషన్ల నిర్వహణ సక్రమంగా ఉండాలని, ఫ్యూజ్ ఆఫ్ కాల్స్ రిజిస్టర్ నిర్వహించాలని, వేసవిలో కోతలు లేకుండా ముందుస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. లైన్ ఇన్‌స్పెక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యటించి ట్రీకటింగ్ చేయించాలన్నారు. కింద స్థాయిలో సిబ్బంది పనిచేయకపోతే డీఈ, ఈఈలు బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో ఈఈ పద్మనాభపిళ్లై, డీఈఈలు శేషాద్రి, జ్ఞానేశ్వర్, ఏఈలు బాలచంద్ర, రాజా పాల్గొన్నారు.



గాంధీరోడ్డులో సబ్‌స్టేషన్ పరిశీలిస్తున్న సీజీఎం

శిక్షణకు హాజరుకావాలి

చిత్తూరు కలెక్టరేట్ : జిల్లా వ్యాప్తంగా నిర్వహించే సామాజిక తనిఖీ శిక్షణ కార్యక్రమాల్లో హెచ్‌ఎంలు తప్పక పాల్గొనాలని జిల్లా సమగ్రశిక్ష శాఖ ఏపీసీ పెద్దిరెడ్డి వెంకటరమణారెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలోని అన్ని మండలాల్లో ప్రభుత్వ యాజమాన్యాల పది మండలాల హెచ్‌ఎంలకు ఈనెల 12న మొదటి రోజు ఆన్‌లైన్ శిక్షణ ఉంటుందన్నారు. జరిగిందన్నారు. మిగిలిన వారికి 13, 14,15 తేదీల్లో శిక్షణ ఉంటుందన్నారు. రాష్ట్ర స్థాయి మాస్టర్ ట్రైనీలు ఎనిమిది మంది నాలుగు డివిజన్లలో ఆన్‌లైన్ లో శిక్షణ ఇస్తారని తెలిపారు. ఆయా మండలాల ఎంఈఓలు స్కూల్ సోషల్ ఆడిట్ కార్యక్రమాన్ని మండల స్థాయిలో పకడ్బందీగా పర్యవేక్షించాలని ఏపీసీ ఆదేశించారు.

నేడు మొల్లమాంబ జయంతి

చిత్తూరు కలెక్టరేట్ : రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు బుధవారం ఉదయం 10 గంటలకు కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో కవయిత్రి అటుకూరి మొల్లమాంబ జయంతి నిర్వహించనున్నట్లు బీసీ సంక్షేమ శాఖ డీడీ రబ్బానీబాషా తెలిపారు.

పేదలకు రక్ష.. జగనన్న ఆరోగ్య సురక్ష

ఐరాల: మండలంలోని చినకాంపల్లె సచివాలయ పరిధిలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత శిబిరాన్ని నిర్వహించారు. స్పెషలిస్టు డాక్టర్లు 303 మందికి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అవసరమైన వారికి కంటి పరీక్షలు చేసి ఉచితంగా కళ్ల అద్దాలు, హెల్త్ కార్డులు అందజేశారు. చినకాంపల్లె సర్పంచ్ మనోరంజని శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు.డాక్టర్లు స్వాతిసింధూర, రాజేశ్వరి, ఈవోపీఆర్డీ కుసుమకుమారి, ఎంపీహెచ్‌ఈవో శివయ్య పాల్గొన్నారు.

బంగారుపాళెంలో..

బంగారుపాళెం: మండలంలోని గుంతూరులో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష–2 వైద్య శిబిరం నిర్వహించారు. మండల వైద్యాధికారి డాక్టర్ లోహిత్‌చెంగల్‌రాయన్ పలువురికి వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు. వైఎస్సార్ కంటి వెలుగు పథకం కింద వృద్ధులకు కళ్లద్దాలు పంపిణీ చేశారు. స్థానిక సర్పంచ్ ద్రాక్షాయణి, గ్రామ కార్యదర్శి శివకుమార్, డాక్టర్లు శిరీష, భార్గవకృష్ణ, ముంజువాణి పాల్గొన్నారు.

పాలకలలో 'ఫ్యామిలీ డాక్టర్'

ఐరాల: మండలంలోని పాలకలలో మంగళవారం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం నిర్వహించారు. 104 వాహనంలో పీహెచ్‌సీ డాక్టర్ పూర్ణలత 80 మందికి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. గర్భిణులు, బాలింతలు, వృద్ధులు, బీపీ, షుగర్ వ్యాధిగ్రస్తులకు పరీక్షలు నిర్వహించారు. హెల్త్ అసిస్టెంట్ సుధాకర్, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

గుడిపాలలో..

గుడిపాల: మండలంలోని పాపసముద్రంలో మంగళవారం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం నిర్వహించారు. గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలకు గుడిపాల పీహెచ్‌సీ వైద్యాధికారి చంద్రమహేష్ హిమోగ్లోబిన్ పరీక్షలు, బీపీ, చక్కెరవ్యాధి గ్రస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. వైద్య సిబ్బంది చంద్ర, రుక్మిణమ్మ, ప్రభావతి, బుజ్జమ్మ, సోనియా పాల్గొన్నారు.

రోశయ్య విగ్రహం ఏర్పాటు చేస్తాం



మాట్లాడుతున్న విజయానందరెడ్డి



హాజరైన ఆర్యవైశ్యులు

- శ్మశానవాటిక ఏర్పాటుకు రూ.10లక్షలు వితరణ చేసిన విజయానందరెడ్డి
- ఆత్మీయ సమావేశంలో కృతజ్ఞతలు తెలిపిన ఆర్యవైశ్యులు

చిత్తూరు కార్పొరేషన్: చిత్తూరులో దివంగత సీఎం రోశయ్య విగ్రహం ఏర్పాటు చేస్తామని వైఎస్సార్ సీపీ చిత్తూరు నియోజకవర్గ సమన్వయకర్త విజయానందరెడ్డి హామీ ఇచ్చారు. మంగళవారం స్థానిక కన్యకా పరమేశ్వరి కల్యాణమండపంలో ఆర్యవైశ్యులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆయన మాట్లాడుతూ, వ్యాపార రంగంలో సౌమ్యులుగా పేరుతెచ్చుకున్న వైశ్యులు ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాల్లో ముందుంటారని ప్రశంసించారు. రాజకీయాల్లోనూ క్రియాశీలకంగా పాల్గొనాలని కోరారు. ఆర్య వైశ్యులకు పార్టీలో ప్రాధాన్యతనిస్తామన్నారు. శ్మశానవాటికకు రూ.10 లక్షలు వితరణ చేసినందుకు వైశ్యులు విజయానందరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆయన్ను సత్కరించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు మువ్వల నరసింహులు శెట్టి, ఆర్యవైశ్య మహాసభ నాయకులు ప్రసాద్‌బాబు, ద్వారక నాయకులు శరవణ, వెంకటేష్, బాబురావు, బద్రి, సత్య, టీఎస్‌సీ బాబు, అమర్‌నాథ్, పోతన, ఓవీసీ రమేష్, హరి, మనోహర్, సతీష్, వాసవిక్లబ్, వనితాక్లబ్, ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య మహిళా సంఘం నాయకులు, నాయకురాళ్లు పాల్గొన్నారు.

జోరుగా ఎన్నికల ప్రచారం

చిత్తూరు రూరల్: గువ్వకల్లు జగనన్న అడ్డా అని చిత్తూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ విజయానందరెడ్డి అన్నారు. చిత్తూరు మండలం గువ్వకల్లు పంచాయతీలో మంగళవారం ఆయన పల్లెబాట నిర్వహించారు. జోరుగా ఎన్నికల ప్రచారం చేశారు. ఆయన మాట్లాడుతూ, ఎన్నికల్లో ప్రతిపక్షాలను నడ్డి విరిచేలా ఇక్కడి ప్రజల్లో ఉత్సాహం కనిపిస్తోందన్నారు. ఓట్లు దండుకోవడానికి పచ్చి అబద్ధాలతో టీడీపీ ప్రజలను మభ్య పెడుతోందని, టీడీపీ ఐదేళ్ల పాలనలో చంద్రబాబునాయుడు ప్రజలను రైతు రుణమాఫీ, డ్వాక్రా రుణమాఫీ, నిరుద్యోగ భృతి, ఇంటికో ఉద్యోగం పేరుతో వంచించారన్నారు. జగనన్నకు లభిస్తున్న ప్రజాదరణను చూసి ఓర్వలేక తప్పుడు ప్రచారాలు చేస్తున్నారన్నారని, వారికి ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం చెప్పాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ ఎంఎస్ బాబునాయుడు, వైస్ ఎంపీపీ జయరాం, మండల కన్వీనర్ త్యాగరాజులు, సర్పంచులు రాజాతి, అమర్‌నాథ్‌రెడ్డి, భాస్కర్, ఎంపీటీసీ ప్రతిమారెడ్డి, నాయకులు సంపత్, దేవేంద్రరెడ్డి, కుమార్, మనవాలన్, ప్రతాప్‌రెడ్డి, బాలాజీరెడ్డి, నాగరాజు, సుందరయ్య, గోవిందస్వామి, గురుమూర్తి, రాబర్ట్, దిలీప్, తుమ్మింద కుమార్, రాజా, జయచంద్ర, మురళి, రమేష్, జ్ఞానశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నియోజకవర్గ ఇన్‌చార్జ్ విజయానందరెడ్డి

నేడు బొమ్మసముద్రంలో విజయానందరెడ్డి పర్యటన

గుడిపాల: మండలంలోని బొమ్మసముద్రం పంచాయతీలో బుధవారం ఉదయం 7గంటల నుంచి వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త విజయానందరెడ్డి ఎన్నికల ప్రచారం చేస్తారని పార్టీ మండల కన్వీనర్ జనార్ధన్ తెలిపారు.

ఫొటోగ్రాఫర్ల మద్దతు

చిత్తూరు కార్పొరేషన్: చిత్తూరు ఫొటో, వీడియోగ్రాఫర్ అసోసియేషన్ నాయకులు వైఎస్సార్‌సీపీకి మద్దతు ప్రకటించారు. నగరంలో ర్యాలీగా పార్టీ కార్యాలయానికి వచ్చి చిత్తూరు నియోజకవర్గ సమన్వయకర్త విజయానందరెడ్డితో సమావేశమై చర్చించారు. తమ సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు గిరి, గణేష్‌బాబు, ప్రకాష్, గుణ, ప్రసాద్, బాల తదితరులు పాల్గొన్నారు.